క్లుప్తంగా

వేమనను స్ఫూర్తిగా తీసుకోవాలి



వేమన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ రంగయ్య, రెడ్డి సంఘం నాయకులు

కళ్యాణదుర్గం: యోగి వేమనను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏపీ రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పరంధామరెడ్డి ఆధ్వర్యంలో వేమన జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వేమన రచనలు, పద్యాలతో సమాజాన్ని మేలుకొల్పారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, రెడ్డి సంఘం నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రామిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, నరేంద్రరెడ్డి, ప్రకాష్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, గోకుల్, నారాయణరెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి సేవలు ఎనలేనివి



మాట్లాడుతున్న చైర్మన్ భోజరాజ్‌నాయక్

రాయదుర్గం: రాయదుర్గం వ్యవసాయ మార్కెట్‌యార్డు అభివృద్ధికి కార్యదర్శి సునీత సేవలు ఎనలేనివని చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు అన్నారు. గ్రేడ్–3 కార్యదర్శిగా పనిచేస్తూ గ్రేడ్–2గా పదోన్నతి పొంది కర్నూలు జిల్లా ఆలూరుకు బదిలీపై వెళ్లడంతో శుక్రవారం యార్డు సిబ్బంది, పాలకపక్షం ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నతోనే గ్రామాభివృద్ధి

బ్రహ్మసముద్రం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వేపులపర్తిలో డ్రైనేజీ నిర్మాణ పనులను పార్టీ మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ రంగప్ప, ఎంపీటీసీ బూసప్పతో కలసి ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మండల గ్రాంట్ రూ.4 లక్షలతో డ్రైనేజీ పనులను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్, శరణప్ప, శివమూర్తి, పంచాయితీ కార్యదర్శి సత్యమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్‌లో తాగునీటి సాకర్యం



బోరులోంచి నీరు సమృద్ధిగా వస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట: మండలంలోని కలుగోడు జగనన్న లేఅవుట్‌లో గృహ లబ్ధిదారుల అవసరాల నిమిత్తం నూతన బోరు వేశామని సర్పంచ్ కవిత తెలిపారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆమె సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ప్రణీత, జెడ్పీ మాజీ సభ్యుడు వన్నప్ప, గ్రామస్తులు హనుమంత రెడ్డి, నాగేంద్రప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

కళ్యాణదుర్గం రూరల్: కుటుంబ కలహాలతో లక్ష్మి అనే వివాహిత శుక్రవారం ఆత్మహత్యాయత్నం చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... మండలంలోని దాసంపల్లికి చెందిన లక్ష్మి, వడ్డే గంగారాజు దంపతులు తరుచూ ఆర్థిక విషయాల్లో గొడవ పడుతుండేవారు. ఈ క్రమంలో శుక్రవారం మరోసారి గొడపడ్డారు. సహనం కోల్పోయిన లక్ష్మి ఇంట్లో ఉన్న విషరసాయనం తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు ఆమెను అనంతపురం తరలించారు.

చురుగ్గా ముత్యాలమ్మ ఆలయ నిర్మాణం



కూడేరు: మండలంలోని ముద్దలాపురంలో గ్రామస్తులు, దాతల సహకారంతో ముత్యాలమ్మ ఆలయ నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ఆలయాన్ని సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మించేలా గ్రామస్తులు ప్రణాళిక రూపొందించుకున్నారు. రాతి స్తంభాలతో ఆలయ నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఇప్పటికి సుమారు రూ. 60 లక్షల వరకూ ఖర్చు పెట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు సేకరిస్తున్నామని, దాతలు ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు.

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

- ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే శంకరనారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా





సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీ తలారి రంగయ్య, పూజల్లో పాల్గొన్న ఎంపీ రంగయ్య, ఎమ్మెల్యే శంకరనారాయణ, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

కళ్యాణదుర్గం: ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులు పేదలకు వరమని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంబదూరు, బ్రహ్మసముద్రం, బెళుగుప్ప మండలాలకు చెందిన పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. నూగేపల్లికి చెందిన కురుబ వన్నూర్ రెడ్డికి రూ.10 లక్షలు, ములకనూరుకు చెందిన పడిపాటి నాగరత్నకు రూ.1.50 లక్షలు, ఆవులెన్నకు చెందిన ఉప్పర నరసింహులు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త, ఎమ్మెల్యే శంకరనారాయణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో ఎంపీ పూజలు

కళ్యాణదుర్గం పట్టణంలో సరోజా కాంపౌండ్ ఆవరణంలో శుక్రవారం ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య కుటుంబ సమేతంగా నూతన పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణలతో పూజలు చేశారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త, పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, సీనియర్ నాయకుడు పామిడి వీరాంజినేయులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్ హాజరయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల జెడ్పీటీసీలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఏ ఒక్కరూ వలస వెళ్లకూడదు..

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏ ఒక్కరూ వలస వెళ్లకూడదని...ఉపాధి పనులు విరివిగా కల్పించాలని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య సూచించారు. స్థానిక ఓ ప్రైవేట్ కళాశాలలో శుక్రవారం కళ్యాణదుర్గం క్లస్టర్ ఏపీడీ రమేష్ నాయక్‌తో కలిసి ఉపాధి ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఉపాధి పథకం పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఉపాధి పథకానికి శ్రీకారం చుట్టాయన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరూ వలస వెళ్ళకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల వారీగా ఇప్పటికే వలస వెళ్ళిన కూలీల వివరాలు, ఏ ప్రాంతంలో ఉన్నారు అనే వివరాలను సేకరించాలన్నారు . అనంతరం వంద రోజులు పని దినాలు కల్పించిన ఫీల్డ్ అసిస్టెంట్లను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు దొణస్వామి, గొల్ల సూరి, కందిగోపుల మురళి, టైలర్ శీను, ఇబ్రహీం, రామిరెడ్డి, ఉమేష్ రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల పునర్నిర్మాణానికి నిధుల మంజూరు

- ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



ఉరవకొండ: నియోజకవర్గంలోని పలు దేవాలయాల పునర్నిర్మాణం కోసం దేవదాయ శాఖ నుంచి సీజీఎఫ్ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉరవకొండ మండలంలోని రేణుమాకుపల్లి ఆంజినేయస్వామి ఆలయం, శివాలయం పునర్నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించిందన్నారు. రూ.20 లక్షల మ్యాచింగ్ గ్రాంట్ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే సీజీఎఫ్ గ్రాంట్ పెన్నహోబిలం ఆలయానికి 1.25 కోట్లు, వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి పెద్దతండా, భద్రం పల్లి ఆంజనేయస్వామి, చిన్నముస్టూరు ఆంజనేయస్వామి ఆలయాలకు నిధులు మంజురు చేయించామన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

వజ్రకరూరు: ప్రభుత్వం ఉరవకొండ మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఏఓ మధుకర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు జగన్ కృషి



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

రాయదుర్గం రూరల్/టౌన్: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా విజయవాడలోని స్మృతివనంలో రూ.400 కోట్లతో ఏర్పాటు చేసిన 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించిన సందర్భంగా వారు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మండలంలోని టి. వీరాపురం గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ హొన్నే మల్లికార్జున, ఎంపీపీ విద్యావతి, సర్పంచ్ ఓబుళమ్మ, ఎంపీటీసీ రాజమ్మతో కలసి వారు క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బడుగుల పార్టీ అని చెప్పుకుంటున్న టీడీపీ నాయకులు గత ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారే గాని సామాజిక న్యాయం చేయలేదని దెప్పిపొడిచారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి, కణేకల్లు మాజీ ఎంపీపీ రాజగోపాల్‌రెడ్డి, తాళ్లకెర వీరభద్రారెడ్డి, కణేకల్లు, 74 ఉడేగోళం, డి.కొండాపురం పీఏసీఎస్ చైర్మన్లు పైనేటి తిమ్మప్ప, భీమన్న, లక్ష్మిరెడ్డి, నాయకులు శివారెడ్డి, పాటిల్ వెంకటరెడ్డి, ఆనందరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మురహరి, నారాయణ నాయక్, ప్రహ్లాద, జనార్దన, సర్పంచ్‌లు ఎర్రిస్వామిరెడ్డి, వెంకటేశులు, ముక్కణ్ణ, విశ్వనాథ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాయంపల్లి రామాంజనేయులు, పాటిల్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళిత, బడుగు బలహీన వర్గాలకు అండ

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం, సాధికారత దిశగా పాలన సాగిస్తున్న ఏకైక నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏపీఐఐసీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని మెట్టు నివాసంలో వారితో పాటు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు పామిడి వీరాంజనేయులు, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కౌన్సిలర్లు గౌని లావణ్య, శారదమ్మ, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, పొరాళ్ల శివకుమార్ పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా సీఎం పాలన

విప్లవాత్మక మార్పులతో పేదల జీవితాల్లో సంతోషాన్ని నింపుతూ చరిత్రలో నిలిచిపోయేలా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నట్లు ఏపీఐఐసీ చైర్మన్, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. శుక్రవారం మెట్టు గోవిందరెడ్డి నివాసంలో మెట్టుతోపాటు జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి సమక్షంలో రాయదుర్గం మండలం చదం గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన నాగసముద్రం వీరేష్ ఆధ్వర్యంలో దాదాపు ఎనిమిది కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వీరేష్, గోవర్ధన్, సిద్దణ్ణ, సిద్దయ్య, ఎర్రప్ప, మల్లికార్జున, మల్లయ్య, బాగూరప్ప, పాపన్నకు కండువాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మాధవరెడ్డి, తిమ్మారెడ్డి, తాళ్లకెర వీరభద్రారెడ్డి, రామాంజనేయులు, కౌన్సిలర్లు దేవరాజు, తట్టే మంజునాథ, తదితరులు పాల్గొన్నారు.



మెట్టు, పైలా సమక్షంలో పార్టీలో చేరిన చదం గొల్లలదొడ్డికి చెందిన టీడీపీ కార్యకర్తలు

మహిళాభ్యున్నతికి సీఎం పెద్దపీట



మహిళా సంఘాల ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: మహిళల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వైకేపీ కార్యాలయంలో ఆనిమేటర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైకేపీ ఏసీ రవీంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పొదుపు సంఘాల సభ్యులకు నాలుగు దఫాలుగా రుణాల మొత్తం సొమ్మును బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్నారన్నారు నాలుగో విడత నిధులు విడుదల చేయడానికి ఈనెల 23న సీఎం జగన్ ఉరవకొండకు వస్తున్నారన్నారు. సీఎం బహిరంగ సభకు వేలాదిగా మహిళా సంఘాలు తరలివచ్చి జగనన్నకు మద్దతు పలికి వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలన్నారు. మహిళలను లక్షాధికారులు చేయడానికి వైఎస్సార్ ఆసరా, వైఎస్సాఆర్ చేయూత, అమ్మ ఒడి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ, విడపనకల్లు ఎంపీపీలు నరసింహులు, కరణం పుష్పవతి, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, ఏపీఎం శివయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న పార్టీ మైనార్టీ నాయకులు

ఉరవకొండ: 'వైఎస్సార్'ఆసరా నాలుగో విడత నిధులు విడుదల చేయడానికి ఈ నెల 23న ఉరవకొండకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ మైనార్టీ విభాగం పట్టణ కన్వీనర్ పామిడి జాకీర్, పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, మండల కోఆప్షన్ సభ్యుడు పామిడిసలీం, యువజన విభాగం జిల్లా కార్యదర్శి వడ్ల సలీం పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మైనార్టీ విభాగం నాయకులు సీఎం పర్యటన విజయవంతం కోసం సమావేశమయ్యారు. నాయకులు మాట్లాడుతూ 23న ఉరవకొండలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు ముస్లింలు అధిక శాతం పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మైనార్టీ విభాగం నాయకులు టైలర్ శర్మాస్, గోల్డ్ స్మిత్ జాఫర్, కణేకల్లు రఫీ, వన్నూర్‌సాబ్, అన్వర్, ఖాదర్, షమ్ము, పామిడి నూర్, జిలాన్, శిలార్ యూసుఫ్, తన్వీర్, బేల్దార్ శర్మాస్, శర్మాస్, షేక్షావలి, శిలార్ శర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వే.. చరిత్రాత్మక ఘట్టం



రాయదుర్గంలో సర్వే ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప



కళ్యాణదుర్గంలో కులగణన సర్వే నిర్వహిస్తున్న అధికారులు

రాయదుర్గంటౌన్: కుల గణన సర్వేతో చరిత్రాత్మక ఘట్టానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. శుక్రవారం 8వ సచివాలయ పరిధిలోని 11వ వార్డులో వలంటీర్లు, సచివాలయ సిబ్బందిచే కులగణన సర్వే ప్రారంభించారు. మొబైల్ యాప్‌లో కుటుంబ సభ్యుల వివరాల నమోదును కౌన్సిలర్లతో కలసి ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక సాధికారతతోపాటు జీవన స్థితిగతులు మార్చేందుకు, సంక్షేమ పథకాలు మరింత చేరువ చేసేందుకు సర్వే దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలిబాషా, కౌన్సిలర్లు గౌని లావణ్య, పద్మజ, మంజునాథ, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, గోల్డ్ ఇస్మాయిల్, భీమనపల్లి దివాకర్, గౌని శ్రీరామిరెడ్డి, రామాంజనేయులు, బషీర్ అహ్మద్, నాగేంద్ర, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న సర్వేను మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి పరిశీలించారు. గడువులోగా సర్వే పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని పల్లేపల్లిలో శుక్రవారం సర్పంచ్ రాధమ్మతో కలసి కులగణన సర్వేను ఎంపీడీఓ కొండయ్య ప్రారంభించారు. సర్వేకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు.

వజ్రకరూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో కులగణన నమోదు కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ఎంపీడీఓ విజయలలిత, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు, మండల ఇంజినీర్ మణిభూషన్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: కులగణ సర్వే పక్కాగా నిర్వహించాలని డీఎల్‌డీఓ శంకర్ అధికారులకు సూచించారు. మండలంలోని బోరంపల్లిలో శుక్రవారం కులగణ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్‌డీఓ సర్వేపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాలమాన్, ఈఓఆర్‌డీ బాలాజీ, సచివాలయ సిబ్బంది, నాయకులు సోమశేఖర్ రెడ్డి, బోరంపల్లి వాటర్‌షెడ్ చైర్మన్ కృష్ణారెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



వజ్రకరూరులో సర్వే చేస్తున్న దృశ్యం

మండలస్థాయిలో ముగిసిన 'ఆడుదాం ఆంధ్రా'



బెళుగుప్ప: సచివాలయం-2 జట్టును అభినందిస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ



కంబదూరు: విజేత జట్లకు బహుమతులను ప్రదానం చేస్తున్న ఎంఈఓ మదన్‌మోహన్

బెళుగుప్ప: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మండల స్థాయిలో శుక్రవారం ముగిశాయని ఎంపీడీఓ రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం బెళుగుప్పలో క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో హనిమరెడ్డిపల్లి సచివాలయం జట్టుపై బెళుగుప్ప–2 సచివాలయం జట్టు విజయం సాధించి నియోజకవర్గ పోటీలకు అర్హత సాధించింది. అలాగే కబడ్డీలో గంగవరం జట్టు, వాలీబాల్‌లో బ్రాహ్మణపల్లి జట్టు, బ్యాడ్మింటన్‌లో బెళుగుప్ప–2, ఖోఖోలో బెళుగుప్ప–1 జట్టు నియోజకవర్గ పోటీలకు అర్హత సాధించాయని పీడీ రాజశేఖర్ తెలిపారు. ఈ నెల 24 నుంచి 29 వరకూ నియోజకవర్గ స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీరాములు, వెంకటేశులు, రామమూర్తి, పీఈటీ తిమ్మరాజు, నాయకులు గాంగ్యానాయక్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడుదాం–ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదనాంలో జరిగిన మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన జట్లకు ఎంఈఓ మదన్‌మోహన్ బహుమతులను ప్రదానం చేశారు. కబడ్డీలో కంబదూరు సచివాలయం–2 జట్టు (పురుషులు), మహిళలు–తిమ్మాపురం–1 జట్టు (మహిళలు), ఖోఖోలో చెన్నంపల్లి జట్టు(పు), తిమ్మాపురం –1 జట్టు (మ) నియోకవర్గ స్థాయికి ఎంపిక య్యాయి. అలాగే వాలీబాల్‌లో నూతిమడుగు జట్టు (పు), తిమ్మాపురం–1 జట్టు (మ), బ్యాడ్మింటన్‌లో కంబదూరు–2 జట్టు (పు), కంబదూరు–1 జట్టు (మ), క్రికెట్‌లో నూతిమడుగు జట్టు (పు) నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఓబులేసు, పీడీలు సంజీవరాయుడు, లలితమ్మ, శివయ్య, వరలక్ష్మి, గీతాంజలి, శిల్ప తదితరులు తెలిపారు.

పేదలకు వరం 'జగనన్న ఆరోగ్య సురక్ష'



కూడేరు మండలం కమ్మూరులో మందులు అందజేస్తున్న అడిషనల్ డీఎంహెచ్ఓ అనుపమ జేమ్స్

కూడేరు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ఓ అనుపమ జేమ్స్ అన్నారు. శుక్రవారం మండలంలోని కమ్మూరులో సర్పంచ్ చిన్న రంగారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆమె తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పరిరక్షించాన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. వైద్య శిబిరాల్లో నిపుణులచే వైద్య పరీక్షలు చేయిస్తున్నామని, ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. శిబిరంలో 425 మందికి వైద్యం అందించినట్లు వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు లక్ష్మీనారాయణ , సౌమ్య రెడ్డి,ని పుణులు మాజర్, సౌమ్య, సీహెచ్ఓ వరలక్ష్మి, సూపర్‌వైజర్ రవీంద్ర, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైఎస్సార్‌సీపీ నేతలుపాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని అయ్యగార్లపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామారావు, డాక్టర్ తరుణసాయి, నాయకులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని రంగసముద్రం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా 278 మందికి వైద్య సేవలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, వైద్యులు రమేష్, బాలాజీనాయక్ సీహెచ్ఓ మురళీధర్, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, సూపర్‌వైజర్ ఆదిబయమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని పల్లేపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యశిబిరంలో 372 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కొండయ్య, సర్పంచ్ రాధమ్మ, ఎంఈఓ వెంకటరమేష్ , వైద్యులు రాజేంద్రప్రసాద్, మాధవ్ మోహన్ కుమార్, ప్రతిభ, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంని గూళ్యపాళ్యంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు కురుబ లక్ష్మయ్య, వైద్యులు పవన్‌కుమార్‌రెడ్డి, గైనకాలజిస్ట్ ఉమాబాయి, తేజాప్రతిమ, హెచ్‌ఈ సత్యనారాయణ, ఎంపీహెచ్‌ఈఓ గురుప్రసాద్, సూపర్‌వైజర్ నాగశంకర్ తదితరులు పాల్గొన్నారు.